# జిన్నారంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

## గురుపూజ దినోత్సవం సందర్భంగా 21 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు



**జిన్నారం, సెప్టెంబర్ 16 (వాస్తవ తెలంగాణ):** గురుపూజ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిన్నారం మున్సిపల్ కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంఈఓ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించిన 21 మంది ఉత్తమ ఉపాధ్యాయులను మెమెంటో, ప్రశంసాపత్రం, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణ కుమార్, ఎంఈఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. గురుపూజ దినోత్సవాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గురువులు లేకుండా ఏ సమాజం కూడా పురోగతి సాధించలేదని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తూ విద్యార్థులకు మెరుగైన ఫలితాలు అందిస్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాల నరసింహారెడ్డి, గంగా కాశీనాథ్, ప్రదీప్, వెంకటరెడ్డి, బ్రహ్మం, అనిల్ కుమార్, కేశవరావు, రామచందర్, మంగీలాల్, కవిత, సంధ్యారాణి, భవాని, ఉషశ్రీ, శైలజతో పాటు మండలంలోని పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ జీతాలను చెల్లించాలి: ఏఐటీయూసీ డిమాండ్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాలో వర్కింగ్ ప్రెసిడెంట్ బోయిని ప్రసాద్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోడిగుడ్ల బిల్లులను అక్షయపాత్ర నుండి వస్తున్న భోజనాన్ని వడ్డిస్తున్న కార్మికులకు ప్రభుత్వం వెంటనే పెండింగ్ జీతాలను చెల్లించాలని ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయిని ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సంగారెడ్డి లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సూపర్డెంట్కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయిని ప్రసాద్ మాట్లాడుతూ అల్పాహారం పేరుతో సెంట్రల్ లైట్ కిచెన్ ద్వారా హరే రామ హరే కృష్ణ అనే సంస్థకు అప్పజెప్పే విధానాన్ని ప్రభుత్వం తక్షణమే విరమించు కోవాలన్నారు. వంట కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం నెలకు పదివేల రూపాయల జీతాన్ని అమలు చేయాలన్నారు . ప్రభుత్వం ఇస్తున్న మెనీ చార్జీలకు మార్కెట్లో లభిస్తున్న ధరలకు చాలా వ్యత్యాసం ఉంటున్నందున కోడిగుడ్లు వంటగ్యాస్ సరుకులు మొత్తాన్ని ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. అకారణంగా వంట కార్మికులను తొలగించకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ నాయకులు ఆర్. లక్ష్మి, సుగుణమ్మ, శంకరప్ప, చిట్టెమ్మ, రాములమ్మ, సమంత,నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల రిజర్వేషన్లు 10 శాతానికి పెంచింది కేసీఆరే

**తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే.**

**సెప్టెంబర్ 17న ప్రతి తండాలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయాలి.**

**మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి.**

**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** గిరిజనుల రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణలో కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గుర్తుచేస్తూ సెప్టెంబర్ 17న మెదక్ జిల్లాలో ప్రతి తండాలో కేసీఆర్‌కు క్షీరాభిషేకం నిర్వహించాలని పిలుపునిచ్చారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గిరిజనుల జనాభాకు అనుగుణంగా ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచేందుకు కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. గిరిజనుల స్వయం పాలన కోసం తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు.గిరిజనుల విద్యా, సామాజిక అభివృద్ధి కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారని గుర్తుచేశారు.గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. 10 శాతం రిజర్వేషన్ కారణంగా గిరిజన విద్యార్థులకు విద్యా రంగంలో ప్రయోజనం కలుగుతోందని, వైద్య విద్యలో ఏటా విద్యార్థులకు సీట్లు లభిస్తున్నాయని తెలిపారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం కోసం కేసీఆర్ చేసిన కృషిని గుర్తుచేసుకునేందుకే సెప్టెంబర్ 17న ప్రతి తండాలో క్షీరాభిషేకం నిర్వహించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 500 జనాభా ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకే సర్పంచులుగా అవకాశం కల్పించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. తండాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్లు, తాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పించారని తెలిపారు.తండాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. రోడ్లు లేని పలు తండాలకు రహదారులు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించారని పేర్కొన్నారు.మెదక్ పట్టణంలో బంజారా భవన్ నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించామని గుర్తు చేశారు. నిధులు కూడా మంజూరు చేసినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని ఆరోపించారు. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నది కూడా కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. కేసీఆర్ హయాంలో తండాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ,ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదని, కాంగ్రెస్ నాయకుల పాలనగా మారిందని ఆరోపించారు.ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గిరిజనుల హక్కులు, సంక్షేమాన్ని విస్మరిస్తోందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించడం లేదని ఆరోపించారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.అనంతరరం సుల్తాన్‌పూర్ తండా సర్పంచ్ రమేష్, గిరిజన నాయకులు శ్రీను నాయక్, రంజిత్ నాయక్, ధన్ సింగ్ లు మాట్లాడుతూ.. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు స్వయం పాలన కల్పించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందనిఅన్నారు. గిరిజనుల రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచి వారి హక్కులకు గుర్తింపు కల్పించారని తెలిపారు.కేసీఆర్ హయాంలో తండాలకు పంచాయతీ హోదా కల్పించడంతో పాటు రోడ్లు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సౌకర్యం కల్పించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన తండాల్లో సమస్యలు మళ్లీ మొదలయ్యాయని ఆరోపించారు.మెదక్ పట్టణంలో బంజారా భవన్ నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేసినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు రద్దు చేసిందని ఆరోపించారు.గిరిజనుల సంక్షేమం, అభివృద్ధిని ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. తండాలకు గతంలో కల్పించిన మౌలిక వసతులను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17న మెదక్ జిల్లాలోని అన్ని తండాల్లో బిఆర్ఎస్ జెండాలు ఎగురవేసి, కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్,జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మెదక్ హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం అంజ గౌడ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా. నరేందర్, నాయకులు గడ్డమీద కృష్ణ గౌడ్,ప్రభు రెడ్డి,ఆర్కే శ్రీనివాస్,సాప సాయిలు, మార్గం. ఆంజనేయులు, శ్రీహరి, ప్రభాకర్, మంగ్యా,ఫుల్ సింగ్, ధన్ సింగ్,పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# పిఎంఆర్ బాల గణేష్ మండపంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట: సదాశివపేట పట్టణంలోని గురునగర్ కాలనీలో ఏర్పాటు చేసిన పీఎంఆర్ బాల గణేష్ మండపంలో నిర్వహించిన వినాయక ప్రత్యేక పూజా కార్యక్రమానికి 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మల--రమేష్ దంపతులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆమె పాల్గొని గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించారు. తదుపరి లడ్డు వేలంపాటలో అపర్ణ రమేష్ దంపతులు వినాయకున్ని మొదటి లడ్డును దక్కించుకున్నారు. వారి దంపతులకు పులిమామిడి మమత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ.. వినాయక చవితి సందర్భంగా భక్తులు గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించి, విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఏ శుభకార్యాన్ని ప్రారంభించినా విఘ్నేశ్వరుడి అనుగ్రహం ఉంటే ఎలాంటి విఘ్నాలు లేకుండా ఆ కార్యం విజయవంతంగా ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.పూజా కార్యక్రమం సందర్భంగా మండపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గణేశుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంట శివన్న, శంకరమ్మ, గోపిప్రియాంక, కనిగిరి అనురాధ శంకర్, సంధ్య బస్వరాజ్, రాధమ్మ యాదయ్య, భారతి ఓంకార్, చెన్వీర్, లక్ష్మి, అఖిల్, ప్రవీణ్, సాయి, మనోజ్, సోమ శంకర్ మరియు చిన్నారులు పాల్గొన్నారు.

# వీరభద్రేశ్వర స్వామి జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణం వీరభద్రేశ్వర స్వామి జయంతిని పురస్కరించుకుని భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించరు వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు గంధిగా రాజు మాట్లాడుతూ వీరభద్రేశ్వర స్వామి ధర్మ పరిరక్షణకు, అధర్మ నిర్మూలనకు ప్రతీకగా నిలిచారని, భక్తులలో ధైర్యం, భక్తి, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే దైవస్వరూపుడని తెలిపారు. జయంతి సందర్భంగా బసవేశ్వర మందిరంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, ధర్మబద్ధమైన జీవన విధానం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు సూచించారు. వీరభద్రేశ్వర స్వామి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్, కోశాధికారి అమరాధి రాచన్న, సమాజ సభ్యులు, బసవరాజు,సిందోల్ రవి,దుదల విశ్వనాథ్,దేశెట్టి శేఖర్, షాబాద్ వీరన్న,వస్కర్ అంజప్ప, బిక్కునూరు సురేష్, సోంశకర్, దుదల బసవారాజ్, బీంరావ్,సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని మోదీ పుట్టినరోజున

## ప్రతి ఇంట దీపం వెలిగించాలి.. బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోణం విఠల్..




**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రతి ఇంటిలో దీపం వెలిగించాలని సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షులు కోణం పిలుపునిచ్చారు.. బుధవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో నెలరోజుల పాటు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా సెప్టెంబర్ 17వ తేదీన సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రజలు తమ ఇళ్లలో దీపాలు వెలిగించి ప్రధానికి ఆశీస్సులు మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నరేంద్ర మోడీ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన వ్యక్తి అని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ. నారాయణఖేడ్ బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. బి జె వై ఎం అధ్యక్షులు బుగుడాల కృష్ణ.. టేంకటి వార్డు సభ్యులు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

# రావి ఆకుపై మోదీ చిత్రం..వినూత్నంగా జన్మదిన శుభాకాంక్షలు



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నారాయణఖేడ్కు చెందిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ ప్రత్యేక లీఫ్ ఆర్ట్ ను రూపొందించారు. సహజసిద్ధమైన రావి ఆకుపై మోదీ చిత్రాన్ని అత్యంత సూక్ష్మంగా చేతితో కట్ చేసి కళాత్మకంగా మలిచారు. ప్రధానికి తన ప్రత్యేక కళారూపం ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలనే ఆలోచనతో ఈ కళాకృతిని రూపొందించినట్లు శివకుమార్ తెలిపారు. చిన్న రావి ఆకుపై మోదీ చిత్రాన్ని ఆవిష్కరించడం పలువురిని ఆకట్టుకోవడంతో పాటు, పట్టణ వాసులు, బిజెపి నాయకులు శివకుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## సంజీవులు కుటుంబానికి కంఠారెడ్డి. తిరుపతి రెడ్డి చేయూత.. రూ.5 వేల ఆర్థిక సాయం..



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** మెదక్ మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన సుప్ప సంజీవులు మృతి చెందడంతో ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అండగా నిలిచారు. గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశం ద్వారా విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.5 వేల ఆర్థిక సాయాన్ని పంపించారు. ఈ మొత్తాన్ని వెంకటేశం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. సంజీవులు మృతిపట్ల కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో తమకు తోడుగా నిలిచి ఆర్థిక సాయం అందించినందుకు కుటుంబ సభ్యులు కంఠరెడ్డి. తిరుపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వినాయక చవితి సందర్భంగా పద్మావతి ప్లాజాలో అన్నదానం



**కూకట్‌పల్లి సెప్టెంబర్ 15 (వాస్తవ తెలంగాణ )** కూకట్‌పల్లి పద్మావతి ప్లాజాలో 'ప్లాజా కా రాజా' పేరుతో కొలువుదీరిన గణనాథుడి సన్నిధిలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పద్మావతి ప్లాజా గ్రౌండ్ ఫ్లోర్‌లో శివకృష్ణ--న్యూ వెంకటేశ్వర మొబైల్స్, రాఘవ--రవిచంద్ర మొబైల్స్, భాస్కర్--భాస్కర్ మొబైల్స్, వెంకట్‌రెడ్డి--ఏ.జె. మొబైల్స్, ప్రసాద్--ప్రసాద్ మొబైల్ ఫిక్సర్, రాజేష్--బాంబే డైయింగ్ వారి సహకారంతో అన్నసమారాధన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానికులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో నిర్వాహకులు, వ్యాపారులు పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ చేశారు.వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా గురుపూజోత్సవం




**వాస్తవ తెలంగాణ టేక్మాల్** గురుపూజోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను, గురువులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టేక్మల్ గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ , ఉప సర్పంచ్ శంకరయ్య, ఎంపీడీవో సత్యనారాయణ, మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. జ్ఞానాన్ని అందించడమే కాకుండా నైతిక విలువలను పెంపొందించే గురువులను గౌరవించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం మాట్లాడుతూ, విద్యార్థులు గురువులు చూపిన సన్మార్గంలో నడచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ముగింపు ఈ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలు అందించిన పలువురు ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.

## సగర బిడ్డకి ప్రతిభ పురస్కారం..



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** రవీంద్రభారతిలో సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ చేతుల మీదుగా రాష్ట్ర సగర సంఘం తరపున ఉత్తమ ప్రతిభ కనబరిచిన సగర బిడ్డలకు బుధవారం ప్రతిభ పురస్కారం అందించారు ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ జంట గ్రామానికి చెందిన నర్స పండరి సగర ఎల్ఐసి ఏజెంట్ అక్షయ్ కుమార్ సగర ప్రతిభ పురస్కారం అందుకున్నారు ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా సగర సంగం బాధ్యులు అంజయ్య సగర మురళీకృష్ణ సగర, వెంకటయ్య తుక్కన్న లక్ష్మణ్ సగర,రాజు సగర, శంకర్ ప్రశాంత్ రాజు వెంకటేష్ సగర బంధువులంతా ప్రతిభ పురస్కారూ అవార్డు అందుకున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రాణవాయువును అందించే చెట్లు మానవాళి మనుగడకు ఎంతో అవసరం

### పర్వేద సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సురేందర్ గౌడ్



**శంకర్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** ప్రాణవాయువును అందించే చెట్లు, మొక్కలు మానవాళి జీవన మనుగడకు ఎంతో అవసరమని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్వేద గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సురేందర్ గౌడ్ అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం శంకర్‌పల్లి మండలంలోని పర్వేద గ్రామంలో రాముని గుడి, పోచమ్మ గుడి వద్ద దైవవృక్షాలు, పూల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, బీజేపీ ఎండోమెంట్ ధార్మిక సెల్ ప్రోత్సాహంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ గౌడ్ ప్రత్యేకంగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రకృతిని పరిరక్షించాలనే సంకల్పంతో గ్రామాల్లోని ఆలయాల వద్ద మొక్కలు నాటుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఇప్పటికే గుబ్బడి, పత్తేపురం, ఎల్లకొండ గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించి, తాజాగా పర్వేద గ్రామంలో కూడా ఆలయాల వద్ద దైవవృక్షాలు, పూల మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు.గ్రామాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తున్న సర్పంచ్ సురేందర్ గౌడ్, గ్రామ ప్రజలను మొక్కలు నాటే కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. బీజేపీ ఎండోమెంట్ ధార్మిక సెల్ రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్, శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు నరేశ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి సర్పంచ్ సురేందర్ గౌడ్ మానవతా దృక్పథంతో సేవలు అందిస్తున్నారని అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమానికి సహకరించి స్వయంగా పాల్గొన్న సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్వర్గీయ సుగుణ జ్ఞాపకార్థం ఆమె భర్త కందివనం నర్సింహారెడ్డి మొక్కలు సమకూర్చడంలో సహకరించి, సేవా ఫౌండేషన్ శ్రేయోభిలాషిగా పాల్గొన్నందుకు నరేశ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మండలంలో చేయూత పెన్షన్ దరఖాస్తుల ధృవీకరణ ప్రారంభం...

**శంకర్‌పల్లి, వాస్తవ తెలంగాణ న్యూస్;** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకానికి సంబంధించిన దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను శంకర్‌పల్లి మండలంలో బుధవారం ప్రారంభించినట్లు ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండల వ్యాప్తంగా అందిన పెన్షన్ దరఖాస్తుల పరిశీలన కోసం మండల స్థాయి అధికారులను నియమించినట్లు ఆయన వెల్లడించారు. శంకర్‌పల్లి మండలానికి మొత్తం 624 పెన్షన్ దరఖాస్తులు అందగా, మొదటి రోజు 57 దరఖాస్తుల ధృవీకరణ పూర్తిచేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ పిల్లిగుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని దరఖాస్తులను స్వయంగా పరిశీలించి, లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించారు. అర్హతలు, అవసరమైన వివరాలను ధృవీకరించి, సంబంధిత సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లిగుండ్ల గ్రామ డిప్యూటీ సర్పంచ్ డి. రమేష్, కాంత్‌రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమాతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. చేయూత పెన్షన్ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పారదర్శకంగా ధృవీకరణ ప్రక్రియను నిర్వహిస్తున్నామని ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు.



## శంకర్‌పల్లిలో సౌత్ ఇండియన్ అమూస్ మెంట్ పార్క్ అండ్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్



**శంకర్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్‌పల్లి పట్టణ పరిధిలో హైదరాబాద్ రోడ్డులో సౌత్ ఇండియన్ అమూస్ మెంట్ పార్క్ అండ్ ఎగ్జిబిషన్ ను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ టౌన్ లో మొదటిసారిగా ఎగ్జిబిషన్ ను ఏర్పాటుచేసిన యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. అనంతరం యాజమాన్యం మాట్లాడుతూ అద్భుతమైన రైడ్స్, వినోదాత్మక గేమ్స్, ఫుడ్ కోర్ట్, షాపింగ్, ఎంటర్టైన్మెంట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, ఎంట్రీ టికెట్ ధర రూ.30 ఉందని, సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతిరోజూ సాయంత్రం 4:00 నుంచి రాత్రి 10:30 వరకు ఉంటుంది. వీకెండ్స్ లో అయితే సాయంత్రం 4:00 గంటల నుంచి రాత్రి 11 వరకు ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, ఎస్సై దేవేందర్, కౌన్సిలర్ లు ఫైముదా బేగం సమీ, గిరిజ చంద్రశేఖర్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఈనెల 18న బుల్కాపురంలో గణేష్ నిమజ్జన మహోత్సవం...

### భక్తులకు అన్నదాన కార్యక్రమం – – కౌన్సిలర్ భానూరి కృష్ణ

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బుల్కాపురం గ్రామంలో ప్రతిష్టించిన శ్రీ వినాయక స్వామి విగ్రహ నిమజ్జన మహోత్సవాన్ని ఈ నెల 18వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు ఐదవ వార్డు కౌన్సిలర్ భానూరి కృష్ణ తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.నిమజ్జనోత్సవం సందర్భంగా అదే రోజు మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం శుక్రవారం సాయంత్రం 7 గంటల నుంచి గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు, గణేష్ మండప నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. శ్రీ వినాయకుని ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



# పోషకాహార లోపాన్ని అధిగమిద్దాం

గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలి.
సీడీపీవో వెంకటరమణమ్మ. ర్యాలమడుగులో ఘనంగా పోషణ మాస కార్యక్రమం.



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ పౌష్టికాహారంపై అవగాహన పెంచుకోవాలని సీడీపీవో వెంకటరమణమ్మ సూచించారు. పోషణ మాసం సందర్భంగా మాచవరం సెక్టార్ పరిధిలోని ర్యాలమడుగు గ్రామంలో బుధవారం పోషణ మాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సమతుల్య ఆహారం, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీడీపీవో వెంకటరమణమ్మ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపం తలెత్తకుండా నిత్యం పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనానికి సమతుల్య ఆహారం ఎంతో అవసరమని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతిరోజూ అందించే భోజనాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదల, ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.పోషణ మాస కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, వారి ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్రపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ రమా, గ్రామ సర్పంచ్ రవి, ఉపసర్పంచ్ శిరీష, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సంగమేశ్వర్ పంతులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి..



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి :-** చిన్న శంకరంపేట మండలానికి చెందిన సంగమేశ్వర్ పంతులు తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మాదేవేందర్ రెడ్డి బుధవారం దశదిన కర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రావికోటి మఠం చాండిశ్వరమ్మ (సోమేశ్వర దేవాలయం గుడి అమ్మ) చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం సంగమేశ్వర్ పంతులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. వీరి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, నాయకులు కోలుకూరి లక్ష్మారెడ్డి, మెదక్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ లావణ్యరెడ్డి, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు భత్తురాజు భూమయ్య, బండారి నాగభూషణం, ఇమ్మడి నరేష్, మాజీ సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, సూల్ల దయానంద్ యాదవ్, మండల ముఖ్య నాయకులు యెమ శ్రీను, శ్రీనివాస్ నాయక్, బైండ్ల రాజ్‌కుమార్, చిప్ప కృష్ణ తదితరులు ఉన్నారు.

# నేటికీ మట్టి రోడ్లే సీసీ రోడ్లకు నోచుకోని వాజ్పేయి నగర్ సమస్యలను పట్టించుకోని అధికారులు

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** హైదరాబాద్ మహా నగరాన్ని విశ్వ నగరంగా రూపుదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ నగరంలోని కొన్ని కాలనీలా ప్రజలకు ఇంకా మట్టిరోడ్లే దిక్కుగా మారాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వాజ్పేయి నగర్ లో నేటికీ సిసి రోడ్లకు నోచుకోక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్కూల్ కి వెళ్లే పిల్లలకు, వృద్ధులకు గల్లీలలో రోడ్లు వెయ్యకుండా కంకర మాత్రమే వేసి ఉండడంతో నడవలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలనీలో కొన్ని గల్లీలకు మాత్రమే రోడ్లు వేసి మిగిలిన గల్లీలను వదిలేయడం ద్వారా కాలనీవాసులు మేమేమీ పాపం చేశాం సారు మాకు రోడ్లు వేయరా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. సిసి రోడ్లు వేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని తమ రోడ్లను బాగు చేయాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్లు వేయించాలని స్థానికులు కోరుతున్నారు.



# లోధ్ సామాజిక వర్గం స్థితిగతుల పై రాష్ట్ర బీసీ కమిషన్ విచారణ

**వాస్తవ తెలంగాణ** తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో లోధ్ / లోదా సామాజిక వర్గం ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా, వృత్తి, జీవన పరిస్థితులను తెలుసుకునేందుకు బుధవారం సిర్గాపూర్ మండలం కడ్పల్ గ్రామం రైతు వేదికలో,నిజాంపేట్ మండల కేంద్రం లోని రైతు వేదికలలో బీసీ కమిషన్ సభ్యులు బుధవారం క్షేత్రస్థాయి విచారణ నిర్వహించారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్.కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్,బాలలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ ప్రత్యేక అధికారి సతీష్ కుమార్, లోధా సామాజిక వర్గ ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ మాట్లాడుతూ...లోధా సామాజిక వర్గానికి చెందిన ప్రజలను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చాలని కోరుతూ గత కొన్ని సంవత్సరాలుగా కమిషన్‌కు వినతులు అందుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయా సామాజిక వర్గాల ప్రజలు రాష్ట్రంలో ఎక్కడెక్కడ నివసిస్తున్నారు, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు, సంప్రదాయాలు, వృత్తులు, విద్యా స్థితిగతులు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో లోధా సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఉన్నట్లు తమ పరిశీలనలో వెల్లడైందని, కొన్ని ప్రాంతాల్లో వారికి బీసీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ అవుతున్నప్పటికీ సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బీసీ కుల ధ్రువీకరణ పత్రాలు రావడం లేదని కోరుతూ వినతులు అందినట్లు చెప్పారు. స్వాతంత్ర్యం అనంతరం, నిజాం సంస్థానం భారతదేశంలో విలీనమైన తరువాత ఈ సామాజిక వర్గానికి సంబంధించిన వివరాలు,ఆధారాలను సరైన రీతిలో సమర్పించడంలో లోపాలు ఉన్నాయన్న అంశాలను కూడా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయి విచారణలో భాగంగా లోధా సామాజిక వర్గ ప్రజల కుటుంబ పరిస్థితులు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, వృత్తులు, జీవన విధానం, పిల్లల విద్య తదితర అంశాలను నమోదు చేసుకుంటున్నట్లు చైర్మన్ తెలిపారు. విచారణ అనంతరం సమగ్ర సమాచారాన్ని క్రోడీకరించి ప్రభుత్వానికి, సంబంధిత శాఖలకు నివేదిక సమర్పిస్తామని చెప్పారు.పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు అనేక అవకాశాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2021 నుంచి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈ.డబ్ల్యూ.ఎస్ కోటా లో 10 శాతం రిజర్వేషన్ అమల్లో ఉందని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు..నారాయణ ఖేడ్ డివిజన్ లో ప్రభుత్వ పాఠశాలల్లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమం కొనసాగుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. పేరెంట్స్ కమిటీ సమావేశాలకు హాజరై పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్త పింఛన్లకు అర్హులైన వారు దరఖాస్తులు సమర్పించాలని, ఇందుకోసం సిబ్బంది, ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తెలిపారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, డీఎస్పీ, తహసీల్దార్ కిరణ్, ఎంపీడీవో, సర్పంచ్‌లు , లోధా సామాజిక వర్గ పెద్దలు, ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శివంపేట పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకుల నిరసన

**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి సెప్టెంబర్ 16** చౌటకూర్ మండలం శివంపేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం అధ్యాపకులు నిరసన తెలిపారు. 31వ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి కళాశాల ఎదుట ఆందోళన చేపట్టారు. టీపీజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లబ్యాడ్జీలు ధరించి రెగ్యులర్ విధులకు హాజరుకావాలని నిర్ణయించామన్నారు. ఎస్బీటీఈటీ సంబంధిత పనులన్నింటినీ బహిష్కరించి, కమిషనర్ అనుచిత ప్రవర్తనను తీవ్రంగా ఖండించారు. అనుచితంగా ప్రవర్తించిన కమిషనర్ బహిరంగంగా బేషరుతుగా క్షమాపణ చె ప్పాలన్నారు. వ్యక్తిగత మొబైల్ ఫోన్ల ద్వారా ఎస్ఆర్ఎస్ హాజరు నమోదు చేయబోమని స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ప్రతీ రోజు భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని వెల్లడించారు. కళాశాల సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఉద్యోగుల పట్ల గౌరవప్రదమైన వైఖరి అవలంభించాలని టీపీజేఏసీ ప్రతినిధులు కోరారు.




# నాగారం డివిజన్‌లో నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

## రక్త దానం చేయండి,ప్రాణాదతలు అవ్వండి. పివిఆర్




**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘాట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ లో బీజేపీ అధ్యక్షులు కొండబోయినా నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా నాగారం డివిజన్‌లోని సువర్ణ ఫంక్షన్ హాల్‌లో సెప్టెంబర్ 17న బీజేపీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. నాగారం డివిజన్‌లో మెగా రక్తదాన శిబిరం.. సెప్టెంబర్ 17న నిర్వహణ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా నాగారం డివిజన్‌లోని సువర్ణ ఫంక్షన్ హాల్‌లో దీజీపీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.సెప్టెంబర్ 17న నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో యువకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సోదరీ సోదరులు, పాల్గొని రక్త దానం చేయడానికి ఆసక్తి ఉన్న వారు పాల్గొని రక్తదానం చేయాలని నిర్వాహకులు కోరారు. స్థలం: సువర్ణ ఫంక్షన్ హాల్ తేదీ: 17-09-2026 సమయం: ఉదయం 06:00 గంటల నుంచి మధ్యాహ్నం 02:00 గంటల వరకు"రక్తదానం చేద్దాం.. ప్రాణదాతలుగా మారుదాం'' అనే సందేశంతో రక్తదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి బీజేపీ నాయకులు పివిఆర్, 94401 94444 నంబర్‌ను సంప్రదించవచ్చని ప్రకటనలో పేర్కొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794

# కిలో తూకం వేసి.. మూడు పావు కిలోలు మటన్ విక్రయాలు

## నకిలీ బాట్లతో వినియోగదారులను మోసగిస్తున్న వ్యాపారి పంచాయతీ పాలకవర్గం తనిఖీల్లో బట్టబయలు



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి సెప్టెంబర్ 16** మండల కేంద్రమైన చౌటకూర్లో నకిలీ బాట్లతో తూకం వేసి వినియోగదారులను మోసం చేస్తున్న మటన్ వ్యాపారి గుట్టును రట్టు చేశారు సర్పంచ్ పార్కల రాంరెడ్డి అధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గం బుధవారం గ్రామంలోని చికెన్, మటన్ దుకాణాలను ఆకస్మీకంగా తనిఖీ చేసి తూకాల్లో జరుగుతున్న మోసాలను బహిర్గతం చేశారు. గ్రామానికి చెందిన అరెకటికె కిషన్ మటన్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. 1 కేజీ అని రాసి ఉన్న బాటులో మటన్ తూకం వేసి వినియోగదారులకు విక్రయిస్తున్నారు. అయితే, అదే బాటును మరో చోట తూకం వేయగా 750 గ్రామ లు మాత్రమే తూకం వచ్చింది. 250 గ్రాములు తక్కువ తూకం రావడంతో ఖంగుతిన్నారు. ఇలా ఎప్పటి నుండి వినియోగదారులను మోసం చేస్తున్నారంటూ మటన్ వ్యాపారిని నిలదీశారు. కిలో పేరుతో తూకం వేసి మూడు పావు కిలోలు అందజేసి వినియోగదారులను దారుణంగా మోసం చేస్తున్నారంటూ మండిపడ్డారు. కిలో మటన్కు రూ.650 తీసుకుని మూడు పావు కిలోల మటన్ అందజేస్తూ ప్రజలను మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. కిలోకు డబ్బులు తీసుకుని మూడు పావు కిలోలు మాత్రమే తూకం వేయడాన్ని తనిఖీల్లో గుర్తించారు. ఇలా అయితే, వినియోగదారుడి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. గత కొంతకాలంగా నకిలి బాటుతో వ్యాపారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న అరెకటికె కిషన్కు నోటీసు అందజేసి, జరిమానా విధించాలని పంచాయతీ పాలకవర్గం తీర్మానించింది. గ్రామంలో మటన్ ధర రూ.800 దాటవద్దని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాణ్యమైన మాంసాన్ని మాత్రమే విక్రయించాలని, తూకాల్లో తేడాలు వస్తే కొరడా ఝులిపిస్తామన్నారు. మాంసం నాణ్యత, తూకాలు, చరలను పరిశీలించారు. ఆరోగ్యంగా ఉన్నట్లు పశు వైద్యాధికారి నిర్ధారిం చిన అనంతరమే మటన్ విక్రయించాలని సూచించారు. తూకాలో తేడాలు కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని సర్పంచ్ పార్కల రాంరెడ్డి హెచ్చరిం చారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణాలపై పంచాయతీ పాలకవర్గం చర్యలు తీసుకుంటామన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎస్సీలకు అన్యాయం

## పర్వతాపూర్‌లో 8 ఇళ్లలో ఎస్సీలకు ఒక్క ఇల్లు కూడా కేటాయించలేదని ఆరోపణ



**మియాపూర్, సెప్టెంబర్ 16 (వాస్తవ తెలంగాణ):** కొందుర్గ్ మండలం పర్వతాపూర్ గ్రామానికి కేటాయించిన 8 ఇందిరమ్మ ఇళ్లలో ఓసీలకు ఒకటి, బీసీలకు ఏడు మంజూరు చేసి, ఎస్సీలకు ఒక్క ఇల్లు కూడా కేటాయించలేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు ఆరోపించారు. ఎల్–1 జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు కాలేదని వారు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని, ఎస్సీ కుటుంబాలకు ప్రాధాన్యం కల్పించాలని కోరుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు షాద్‌నగర్ ఆర్డీఓను కలిసి వినతిపత్రం సమర్పించారు.రాజకీయ జోక్యానికి తావులేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులను ఎంపిక చేయాలని, ఎల్–1 జాబితాలో ఉన్న ప్రతి అర్హ కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని వారు కోరారు. పర్వతాపూర్ గ్రామంలో ఎస్సీ కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ఎం.ఏ. సంతోష్, కొందుర్గ్ మండల అధ్యక్షులు దర్గా వెంకటేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు మీదికేరి రాధాకృష్ణ, 3వ వార్డు సభ్యులు కాశ యాదగిరి, వార్డు సభ్యులు విద్యాసాగర్, ఆనంద్ కుమార్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి జైల్లో ఉచిత లీగల్ సర్వీస్ లా రవి రాజ్ రాథోడ్




**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ చర్లపల్లి జైలులో లీగల్ హెల్ప్ డెస్క్ నిర్వహణ ఆర్థిక స్తోమత లేకున్నా న్యాయం దూరం కాదు.. ఉచిత న్యాయ సేవలపై అవగాహన కార్యక్రమం లో భాగంగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, మేడ్చల్––మల్కాజ్‌గిరి ఆధ్వర్యంలో చర్లపల్లి కేంద్ర కారాగారంలో లీగల్ హెల్ప్ డెస్క్ కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్––మల్కాజ్‌గిరి జిల్లా కోర్టు తరపున న్యాయవాది రవి రాజ్ రాథోడ్ పాల్గొని ములాఖత్‌కు వచ్చిన వ్యక్తులతో మాట్లాడి వారి న్యాయపరమైన సమస్యలు, సందేహాలను తెలుసుకున్నారు. కేసులకు సంబంధించి న్యాయపరమైన ప్రక్రియ, అందుబాటులో ఉన్న న్యాయ సేవలు, ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని అర్హులైన వ్యక్తులకు ప్రభుత్వ న్యాయ సేవల ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని రవి రాజ్ రాథోడ్ వివరించారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎవరూ న్యాయ సహాయానికి దూరం కావాల్సిన అవసరం లేదని తెలిపారు. అర్హత ఉన్నవారు ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవడంతో పాటు, తమ కేసులకు సంబంధించి సరైన న్యాయ మార్గదర్శకత్వం పొందాలని సూచించారు. న్యాయ హక్కులపై అవగాహన కల్పించడం, అవసరమైన వారికి న్యాయ సహాయం అందేలా మార్గనిర్దేశం చేయడం లీగల్ హెల్ప్ డెస్క్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో ముందుకు సాగాలి ఎస్ఐవిఇ ప్రొఫెసర్ జోష్ణరాణి

## డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులకు మోమెంటోలను అందజేశారు



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** ఒక విద్యార్థి చదువుకు సహాయం చేయడం అంటే కేవలం ఒక వ్యక్తిని, ఒక కుటుంబ అభివృద్ధి మాత్రమే కాదు, సమాజాన్ని పైకి తీసుకురావడం కూడా బుధవారం కేఎం పాండు మెమోరియల్ గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కళాశాల కుత్బుల్లాపూర్ కళాశాల ఆధ్వర్యంలో పద్మవిభూషణ్ రతన్ నావెల్ టాటా పుట్టినరోజు ను పురస్కరించుకొని ఘనంగా నిర్వహించిన టీచర్స్ డే వేడుకలకు ఎస్ఐవిఇ ప్రొఫెసర్ జోష్ణరాణి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులు మరియు అధ్యాపకులను ఉద్దేశిస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో పట్టుదలతో ముందుకు సాగాలి అని ప్రోత్సహించారు. విద్యార్థులను అన్నీ రంగాల్లో ప్రోత్సహిస్తున్న వొకేషనల్ జూనియర్ కళాశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ అధ్యాపకులకు మోమెంటోలను అందజేసి అభినందించారు. అనంతరం కేఎం పాండు మెమోరియల్ గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ....రతన్ టాటా విద్యను కేవలం ఒక మనిషి జీవితం మార్చే విధంగా ఆయన చూశారు. ఒక విద్యార్థి చదువుకు సహాయం చేయడం అంటే కేవలం ఒక వ్యక్తిని, ఒక కుటుంబాన్ని మాత్రమే కాదని సమాజాన్ని కూడా పైకి తీసుకురావడేమన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ నాగేంద్ర అండ్ స్టాఫ్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్ అండ్ స్టాఫ్, ఎస్కేఎం పీఎం గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ మైమున్ అండ్ స్టాఫ్, వెలుగు ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఫౌండర్ శ్రీ నారాయణ రావు , ఠాగూర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫౌండర్ బండారి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం లో 5కోట్లా రూపాయలతో అభివృద్ది పనులకు వజ్రేష్ యాదవ్ చేత శ్రీకారం..

## పాల్గొన్నా భూమయ్య యాదవ్,ముప్పు శ్రీనివాస్ రెడ్డి, జీవన్ రెడ్డి,



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్,/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘట్కేసర్ సర్కిల్ నాగారం అభివృద్ధికి మరో భారీ ముందడుగు.. 5 కోట్లతో అభివృద్ధి పనులు నాగారం డివిజన్ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. నాగారం పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ?2,86,67,356, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పనులకు 2,24,99,612 --- మొత్తంగా ?5.11 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయి. ఈ అభివృద్ధి పనులకు సంబంధించిన కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్, మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా డీ సీ సీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాగారం డివిజన్ అధ్యక్షులు భూమయ్య యాదవ్ , కాంగ్రెస్ నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు. నాగారం డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ వంటి మౌలిక వసతులు మెరుగుపడేందుకు ఈ నిధులు ఉపయోగపడనున్నాయి. నాగారం అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అలాగే అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తున్న తోటకూర వజ్రేష్ యాదవ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. నాగారం అభివృద్ధి దిశగా.. మరో కీలక ముందడుగు అని కాంగ్రెస్ నాయకులు అన్నారు.

# వెన్నెలగడ్డ చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ (కుత్బుల్లాపూర్ డివిజన్) పరిధి వెన్నెలగడ్డ (వెన్నా చెరువు) వద్ద గణేష్ ఉత్సవాల సందర్భంగా వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను కోరి భద్రత, పారిశుద్ధ్యం, లైటింగ్, తాగునీరు, ట్రాఫిక్ నియంత్రణతో పాటు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని, నిమజ్జన ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,శ్రీనివాస్ రావు,సతీష్ చక్రవర్తి,అరవింద్,సతీష్ గౌడ్,ఏశ్వంత్,పాపయ్య దొర,శ్రవణ్ బోస్,శ్రీకాంత్,మహేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రహ్మణులహక్కుల పరిరక్షణకు ముందుకు సాగాలి



**చౌటకూర్//వస్తావా తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి సెప్టెంబర్ 16** నాయి బ్రహ్మణుల హక్కుల పరిరక్షణ కోసం సమష్టిగా ముందుకు సాగాలని నాయి బ్రహ్మణుల సంఘం చౌటకూర్ మండల శాఖ అధ్యక్షుడు బోనోల్ల గంగారం అన్నారు. ప్రపంచ కౌర దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రమైన చౌటకూర్లో జెండానావిష్కరించి, వేడుకలు నిర్వహించారు. వృత్తిపై ఆధారపడుతున్న వారి సమస్యలు, సంక్షేమం, సామాజిక అభివృద్ధి అంశాలపై చర్చించారు. సంఘం సభ్యుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేసుకుంటూ హక్కులు, సంక్షేమం కోసం సమష్టిగా ముందుకు వెళ్లాలని సూచించారు. నాయి బ్రహ్మణులు ఐక్యంగా ఉన్నంతకాలం ఎవరు ఏమి చేయలేదరన్నారు. కలసికట్టుగా ఉంటూ హక్కుల కోసం ఉద్యమించాలని మండల అధ్యక్షుడు బోనోల్ల గంగారం కోరారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు చెన్నయ్య, శివ, సత్య, యాదగిరి, కిష్టయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పుట్టిన రోజున ఇంజనీర్స్ డే...

## నాగారం సివిల్ టెక్ క్వాలిటీ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్..




**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘాట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ లో సివిల్ టెక్ క్వాలిటీ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ అద్వర్యం లో ఇంజనీర్స్ డే ను జరుపుకొన్నారు.భారతదేశానికి ఆధునిక ఇంజినీరింగ్ రంగంలో బలమైన పునాది వేసిన మహనీయుడు భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య . నీటిపారుదల, ఆనకట్టలు, తాగునీటి సరఫరా, వరద నియంత్రణ వంటి రంగాల్లో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. మైసూర్‌లోని కృష్ణరాజసాగర (కె అర్ ఎస్) ఆనకట్ట, హైదరాబాద్ నగరానికి వరద రక్షణ వ్యవస్థ వంటి అనేక ప్రతిష్ఠాత్మక ఇంజినీరింగ్ ప్రాజెక్టుల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. 1912--1918 మధ్య మైసూర్ దివాన్‌గా పనిచేస్తూ పారిశ్రామిక, విద్యా మరియు ఆర్థిక అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఆయన అసాధారణ సేవలకు గుర్తింపుగా 1955లో భారతరత్న పురస్కారం అందుకున్నారు. ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 15ను భారతదేశంలో ఇంజినీర్స్ డేగా జరుపుకుంటున్నాం. దేశ నిర్మాణానికి ఇంజినీర్ల సేవలు చిరస్మరణీయం. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆశయాలను యువత,ఇంజనీర్లు స్పూర్తిగా తీసుకోవాలని సివిల్ టెక్ క్వాలిటీ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ సిఈఓ వెంగళ పద్మా మధుసూదన్ అన్నారు. ఇంజనీర్స్ డే వేడుక లో వెంగళ మధు సూదన్ నేత డైరెక్టర్ పద్మ వెంగళ సీఈవో ,ఇంజినీర్లు ఉపేందర్, జయంతి, శ్వేత, శ్రీవాణి ,అశ్వర్, రాజ్, కుమార్, తరుణ్ పాల్గొన్నారు.

# బొమ్మారెడ్డిగూడెంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి చేసిన సర్పంచ్ జైపాల్ నాయక్




**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి సెప్టెంబర్ 16** చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం గ్రామంలో బుధవారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అర్హులైన లబ్ధిదారులకు కొత్తగా ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను మంజూరు చేయగా, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగించన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజనీగోపాల్, పంచాయతీ కార్యదర్శి అలేఖ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ హ్యా రాములు, వార్డు సభ్యులు సుభాష్, మేనకగణేష్, గోపాల్, గణపతినాయక్, రవీందర్నాయక్, నం దులాల్, సర్వన్నాయక్, రాములు, సంతోష్, శివాజీ, రేషన్ డీలర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**బారికేడింగ్, లైటింగ్‌పై ప్రత్యేక దృష్టి.. గజ ఈతగాళ్లు, మత్స్యకారులు షిఫ్టుల వారీగా అందుబాటులో ఉండాలి. కొంటూరు చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.**



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణతోపాటు భక్తుల భద్రతకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. బుధవారం కొంటూరు చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, రాత్రివేళల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగినంత లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. చిన్న, భారీ విగ్రహాలతో వచ్చే వాహనాలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేసి, అవసరమైన ప్రాంతాల్లో బారికేడింగ్ చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతోపాటు నిమజ్జన ప్రాంతంలోకి అనవసర వాహనాలను అనుమతించవద్దని స్పష్టం చేశారు.నిమజ్జన సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా జేసీబీలు, క్రేన్లు, అగ్నిమాపక వాహనాలు, ప్రథమ చికిత్స కేంద్రాలు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఎస్పీ తెలిపారు. మత్స్యకారులు, గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా విధుల్లో ఉంచి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలకు అవకాశం లేకుండా ముందస్తు తనిఖీలు చేపట్టాలని సూచించారు. నిమజ్జన ఏర్పాట్లలో వినియోగించే వాహనాలు, యంత్రాల వివరాలు, సిబ్బంది డ్యూటీ వివరాలు, సంతకాలు, రోజువారీ రికార్డులను తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా, ప్రశాంతంగా విజయవంతం చేయాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజ్,వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, సీఐలు సందీప్‌రెడ్డి, కృష్ణమూర్తి,ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్ శివరామ కృష్ణ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోది వర్గానికి సామాజిక వివక్ష తగదు

## విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలి బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్





**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి :-** లోది సామాజిక వర్గం సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. ఆ వర్గం ప్రజలపై ఎలాంటి సామాజిక వివక్షకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, డాక్టర్ బాలలక్ష్మీరంగు బుధవారం పెద్ద శంకరంపేట మండలంలోని లోది సామాజిక వర్గం కాలనీలో పర్యటించారు. లోది వర్గం ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రిజర్వేషన్లు, వృత్తిపరమైన అవకాశాలపై అభిప్రాయాలను సేకరించారు. తమకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడంతోపాటు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని ప్రతినిధులు కమిషన్‌ను కోరారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించడం ద్వారా వాస్తవ పరిస్థితులను తెలుసుకునే అవకాశం ఉంటుందని నిరంజన్ తెలిపారు. ప్రజలు అందించిన వినతులు, సూచనలను పరిశీలించి కమిషన్ పరిధిలో సమగ్రంగా అధ్యయనం చేస్తామని చెప్పారు. అనంతరం ప్రభుత్వానికి తగిన నివేదికలు, సిఫార్సులు అందజేస్తామన్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ...పెద్ద శంకరంపేట మండలంలోని ఆరేపల్లి, పెద్ద శంకరంపేట, కమలాపూర్ గ్రామాల్లో 43 కుటుంబాలకు చెందిన 179 మంది, రేగోడు మండలం కొత్వాన్‌పల్లిలో 19 కుటుంబాలకు చెందిన 77 మంది లోది సామాజిక వర్గం ప్రజలు ఉన్నట్లు తెలిపారు. మొత్తం 62 కుటుంబాల్లో 256 మంది ఉన్నట్లు వివరించారు. కుల ధ్రువీకరణ పత్రాల విషయంలో అవగాహన లేక కొందరు ముదిరాజ్ కులంగా ధ్రువీకరణ పత్రాలు పొందుతున్నట్లు తెలిపారు. లోది సామాజిక వర్గానికి మరిన్ని విద్య, ఉపాధి అవకాశాలు కల్పించి సామాజికంగా ముందుకు తీసుకెళ్లాలని, ఎలాంటి వివక్షకు తావులేకుండా చూడాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్, తహసీల్దార్ నారాయణ, ఎంపీడీవో క్రాంతికుమార్, సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్, సంబంధిత అధికారులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, లోది కుల సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అపార్ట్‌మెంట్ సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి గాయత్రి నగర్ ఫేస్-3 లో బాలాజీ డివైన్ అపార్ట్‌మెంట్ నివాసులు పలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని తెలియజేయండంతో అక్కడికి వెళ్లి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి అపార్ట్‌మెంట్ ఎదురుగా పారిశుద్ధ్య సమస్య, వెనుక భాగంలో పిల్లల ఆట స్థలానికి స్థలం, అపార్ట్‌మెంట్ పక్కన భద్రత కోసం హైమాస్ట్ లైట్, అపార్ట్‌మెంట్ ముందు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని నివాసులు కోరడంతో సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో పుల్లూరి శ్రీనివాస్ రావు,బోయినిపల్లి సాయికృష్ణ,నవీన్,శ్రవణ్,శ్రీనివాస్,భరత్ కుమార్,దయానంద్ రావు,అభిరామ్,రాజశేఖర్ రెడ్డి,కృష్ణా రెడ్డి,ఎశ్వంత్,శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.